ChimataMusic.com

# మావిచిగురు తినగానే.. కోవిల పలికేనా..

**చిత్రం: సీతామాలక్ష్మి (1978)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

అతడు: మావిచిగురు తినగానే.. ఏ ఏ ఏ.. కోవిల పలికేనా??

ఆమె: మావిచిగురు తినగానే.. ఏ ఏ ఏ.. కోవిల పలికేనా??

అతడు: కోవిల గొంతు వినగానే.. మావిచిగురు తొడిగేనా??

ఆమె: కోవిల గొంతు వినగానే.. మావిచిగురు తొడిగేనా??

అతడు: ఏమో.. ఏమనునో గాని.. ఆమని.. ఈవని!!

అ, ఆ: మావిచిగురు తినగానే.. ఏ ఏ ఏ.. కోవిల పలికేనా.. ఆ అ ఆ..

కోవిల పలికేనా??

**చరణం 1:**

ఆమె: తెమ్మెరతో తారాటలా.. తుమ్మెదతో సయ్యాటల..

అ, ఆ: తెమ్మెరతో తారాటలా.. తుమ్మెదతో సయ్యాటల!!

ఆమె: తారాటల.. సయ్యాటల..

సయ్యాటల.. తారాటల..

అతడు: వన్నెలే కాదు, వగలే కాదు, ఎన్ని నేర్చినది మొన్నటి పువ్వు??

వెన్నెలే కాదు, వగలే కాదు, ఎన్ని నేర్చినది మొన్నటి పువ్వు??

ఆమె: బింకాలు.. బిడియాలు.. బొంకాలు.. బోడుములు..

అతడు: ఏమో.. ఎవ్వరిదోగాని ఈ విరి?? గడసరి!!

అ, ఆ: మావిచిగురు తినగానే.. కోవిల పలికేనా.. ఆ అ ఆ..

కోవిల పలికేనా??

## చరణం 2:

అతడు: ఒకరి ఒళ్ళు ఉయ్యాల.. వేరొకరి గుండె జంపాల..

ఉయ్యాల.. జంపాల.. జంపాల.. ఉయ్యాల..

ఆమె: ఒకరి ఒళ్ళు ఉయ్యాల.. వేరొకరి గుండె జంపాల..

అతడు: ఒకరి పెదవి పగడాలో.. వేరొకరి కనుల దివిటీలో..

ఒకరి పెదవి పగడాలో.. వేరొకరి కనుల దివిటీలో!!

ఆమె: పలకరింతలో.. పులకరింతలో

అతడు: పలకరింతలో.. పులకరింతలో

ఆమె: ఏమో.. ఏమగునోగాని ఈ కథ.. మన కథ!!

**అతడు: మావిచిగురు తినగానే.. ఏ ఏ ఏ.. కోవిల పలికేనా??**

**ఆమె: కోవిల గొంతు వినగానే.. మావిచిగురు తొడిగేనా??**

**అతడు: ఏమో.. ఏమనునో గాని.. ఆమని.. ఈవని!!**

**అ, ఆ: మావిచిగురు తినగానే.. ఏ ఏ ఏ.. కోవిల పలికేనా.. ఆ అ ఆ..**

**కోవిల పలికేనా??**